నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES

కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. పోలింగ్‌కు ఇంకా ఐదు రోజులు మాత్రమే ఉండడంతో బీఆర్‌ఎస్ ప్రచారం ఊపందుకున్నది. అన్ని సెగ్మెంట్లలో క్యాంపెయిన్ జోరుగా సాగుతున్నది. మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు ఎమ్మెల్యేలు బాలరాజు, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, అలంపూర్ అభ్యర్థి విజయుడు దూసుకెళ్తున్నారు. ఓ వైపు నిత్యం సమావేశాలు, రోడ్ షోలతో అభ్యర్థులు దూసుకెళ్తుండగా.. మరోవైపు గులాబీ పార్టీ శ్రేణులు పల్లె, పట్నం అన్న తేడా లేకుండా గడప గడపనూ టచ్ చేస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లలో తెలంగాణ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే 13 నియోజకవర్గాల్లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు విజయవంతమయ్యాయి. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మక్తల్‌లో నిర్వహించిన రోడ్‌షో అట్టహాసంగా సాగింది. ఎన్నికలు సమీపిస్తున్నా ఇతర పార్టీల నుంచి వలసల పరంపర మాత్రం ఆగడం లేదు. ఆయా కుల సంఘాలు, పల్లెలు స్వచ్ఛందంగా మద్దతు పలుకున్నాయి. కారు స్పీడ్‌ను అందుకోలేక విపక్షాలు మాత్రం బేజారెత్తుతున్నాయి.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



అచ్చంపేట ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు






- కారు గుర్తుకు పెరుగుతున్న మద్దతు
- పోలింగ్ సమీపిస్తున్నా.. వలసల పర్వం
- కారు స్పీడ్‌తో విపక్షాలకు బేజారు

# ప్రచార హోరు

- బీఆర్‌ఎస్ అభ్యర్థులకు నీరాజనం
- మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా..
- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల
- మార్కండేయ ప్రాజెక్టుతో మహర్దశ
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- మోసపోతే.. గోస పడతాం : ఎమ్మెల్యే బీరం
- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే ఆగమైతం
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

12

# గులాబీ సైనం.. గెలుపే లక్ష్యం

ఉమ్మడి జిల్లాలో వార్‌వన్‌సైడే

- సమావేశాలు, రోడ్‌షోల్లో అభ్యర్థుల బిజీ
- మ్యానిఫెస్టో వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..
- 13 నియోజకవర్గాల్లో జోరుగా క్యాంపెయిన్
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ దూకుడు
- గడప గడపనూ టచ్ చేస్తున్న పార్టీ శ్రేణులు

వివరాలు 5లో..



# పహాణీలొస్తే పరేషానే..

5 & 6

- కుతంత్రాలు పన్నుతున్న కాంగ్రెస్
- ధరణిపై రేవంత్ మాటలకు రైతన్న ఆగ్రహం
- పట్వారీ, పటేల్‌గిరి వస్తే ఎన్కటి కష్టాలే..
- అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారమంటూ కన్నెర్ర
- రెవెన్యూ సంస్కరణలకు ఆగిపోయే ప్రమాదం
- కేసీఆర్ ప్రవేశపెట్టిన పోర్టల్‌కే కర్షకుల జై

'మేము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తాం.. పాత కాలం నాటి పట్వారీ, పటేళ్ల వ్యవస్థను తీసుకొస్తాం.. రెవెన్యూ రికార్డుల్లో పాత కాలంనాటి పట్టేదారు.. మన్యందారు కాలాలు చేరుస్తాం'.. అంటూ కాంగ్రెస్ రాష్ట్ర నేతలు చేస్తున్న ప్రకటనలపై రైతులు భగ్గుమంటున్నారు. పహాణీల కాలమొస్తే మళ్లీ ఎన్కటి కష్టాలు తప్పవని కన్నెర్ర చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ సంస్కరణలు ఆగిపోయే ప్రమాదం ఉన్నదని.. అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారం ఏర్పడే అవకాశం ఉన్నదని ఆందోళన చెందుతున్నారు. హస్తం పార్టీ పాలన మాకొద్దు.. కేసీఆర్ ప్రభుత్వమే కావాలి.. ధరణి పోర్టల్ ఉండాలని కర్షకులకు జై కొడుతున్నారు.

*- నెట్‌వర్క్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)*




- 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్
- 10 హెచ్‌పీ మోటర్లతో సరిపోతదని సలహా
- హస్తం పార్టీ నేతల మాటలపై రైతన్న ఆగ్రహం
- నువ్వొద్దు.. నీ కరెంటొద్దంటూ నినదాలు
- ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరికలు

5 & 7

# భస్మాసుర హస్తం

తెలంగాణలో వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో కాంగ్రెస్ కండ్లు మండుతున్నాయ్.. దీంతో సాగుకు నిరంతర విద్యుత్ అవసరం లేదని, మూడు గంటలిస్తే చాలని ప్రకటనలు ఇస్తున్నది. రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఉచిత సలహాలు ఇస్తుండడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నువ్వొద్దు.. నీ కరెంటొద్దంటూ ముక్తకంఠంతో నినదిస్తున్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు. రైతు సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికే తమ మద్దతంటూ ప్రకటిస్తున్నారు.

*- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)*